

"యాడరా?" అంది భాగ్యమ్మ.

పీరడు బుట్ట క్రింద పడేశాడు. భాగ్యమ్మ చితుకులు ఒకటొకటే ఏరి పొయిలో పెట్టి ఊదుతున్నది. పొగ ఎక్కువగా అలుముకుంటున్నది.

"పెద్దయ్యగారి మామిడితోపులో" అన్నాడు సగం మాటలు మింగుతూ.

భాగ్యమ్మ మనస్సు అదోలా అయింది. పీరడు పొయ్యి ముందు గొంతు కూర్చున్నాడు. వాడి కళ్ళన్నీ ఉడుకుతున్నా ప్రాణం మాటనే ఉన్నాయి. భాగ్యమ్మ తదేకంగా వాడి వంక చూసింది. కాలవలో స్నానంచేసి వచ్చినట్లున్నాడు, నల్లగా నిగ నిగ లాడుతున్నది ఒళ్ళు. కాని, జుట్టు పిచ్చిగా పెరగటం వలన దురద పెడు తున్నట్లుంది. మధ్య మధ్య గోకుతున్నాడు. వాడికి లాగుకాని, చొక్కా కాని లేదు. గోచి పెట్టుకున్నాడు.

"ఏం జూసినావు?" అంది ఉండబట్ట లేక.

"పెద్దయ్యగారు ఆ తోపులో నడ స్తున్నారు. రాజమ్మ ఏడనుంచో వస్తున్నది. పెద్దయ్యగారు చుట్టూరా చూసి, గబుక్కున వెనకమాల నుంచి వొచ్చి వాటేసుకున్నారు."

"ఎవరెట్టాపోతే నీకేటి? సో— చెప్ప నాక" అంది సగం దుఃఖం దిగ మింగుతూ.

"సత్తె పెమాణం, నా కళ్ళతో సూత్తె -రాజమ్మ యిదిలించుకుని పరుగెత్తింది. పెద్దయ్యగారు ఒదిన్లేదు, కొంగు పట్టు కున్నారు. రాజమ్మ గిలగిలా తన్ను కుంది. పెద్దయ్యగారు నవ్వుతూ ముందుకు వచ్చారు పెద్ద పులిలా. జే బులోంచి పది రూపాయలు తీసి యిచ్చే శారు. రాజమ్మ దాన్ని విసిరి కొట్టింది. 'రోసంగం పిల్లవే, నాకు నచ్చావు' అని గబుక్కున ఎత్తుకున్నారు, లోపల బంగళా లోకి తీసు కెళ్ళారు."

చితుకులు తడిసినాయి. మండటం లేదు.

భాగ్యమ్మ కళ్ళలో సూర్యకిరణాలు మండుతున్నాయి. పొగతో కళ్ళు మండు తున్నాయి. దానికితోడు రెండు రోజుల నుంచి పస్తే. కోటయ్య బండి వెయ్య లేదు. ఆకలి భరించలేకుండా ఉంది.

నీ మూడు శక్తుల నుంచి తట్టుకో లేకుండా ఉంది.

"సీకేటి? ఒరితో సెప్పమాక" అంది కళ్ళు తుడుచుకుని.

"పెద్దయ్యగారు అట్టానే అన్నారు."

భాగ్గెమ్మ గుండె తరుక్కుపోయింది. ఆ అమాయకపు రాజమ్మ తన ముందు ఆడుతూ పాడుతూ తిరిగేది. పెద్దబాబు గారి ఇసప పంకెళ్ళలో ఇరుక్కుంది. ఇది తెలిస్తే రాజమ్మ మొగుడు దాన్ని ఒగ్గెయ్యడూ?

ఈవేళ రాజమ్మ. రేపు?

'అయినా ఇవేమి బుద్ధులు? ఎంత పెద్దయ్యగారైనా, ఎంత డబ్బున్నా మడుసుల్ని కొంటాడా? మనసుల్ని కొంటాడా?

విప్పేసమంటే పెళ్ళాన్ని ఒగ్గేసి ఈ పాడుపనులేటి? అడిగేవోళ్ళు లేకపోతే సరి.'

భాగ్గెమ్మ మనసు ఉడుకుతున్నది. కళ్ళలోకి పొగపోయి నీళ్ళు వస్తున్నాయి.

గుండెలో రోషం తాచుపాములా పడగెత్తింది. వీరడు చితుకులు సరి చేస్తూ కూర్చున్నాడు.

"మాతొచ్చినాడు. నిన్ను తీసుకెళ్తా డంట. ఆడ మిల్లులో పిన్న పనేదో సూపిత్తా నన్నాడు. ఎల్తావా?"

వీరడు తల్లి ముఖంలోకి చూశాడు.

వాడికి వెళ్ళాలనీ ఉంది. వెళ్ళ కూడదనీ ఉంది. మామతో చనువెక్కువ. పక్క బస్తీలో మిల్లులో పనిచేస్తాడు. ఎప్పుడైనా చూడటానికి వస్తాడు. వస్తే ఎన్ని ఊసులు చెబుతాడని! శనివారం సగం రోజే నంట పని, ఆదారం అసల్లే దంట. మద్దె మద్దె సనాదిరి పోవచ్చు నంట. మిల్లులో పనిచేసుకుంటే ఎట్టా ఉంటుందో? ఇప్పుడు మామకి నెల కింత అని ఇత్తారంట. తను కూడా మామ లాగ పనిచేస్తే!

"ఏరా! ఏటి, పోతావా?"

వీరడు చివరకు తల ఊపాడు.

భాగ్గెమ్మ మనసు కలుక్కుమంది.

"ఆడ ఇట్టా ఉండటు. అంతా పెద్దోళ్ళు, గొప్పోళ్ళు. ఆళ్ళంతా ఏ లేటో సెబుతారు. అంతా యినాల. పనిచేయాల. సేత్తావా?"

"సేత్తా."

"ఆళ్ళేదన్నా కోపంగా అరిసినా అయ్య మీద కెళ్ళినట్టు ఎల్లమాక. తప్పాయి పోయిందయ్యా, చెమించండి అని సెప్పాల. మాపుంటాడమకో."

వీరడు తల వంచుకుని జావ కలయ బెడుతూ కూర్చున్నాడు.

భాగ్గెమ్మ వాడి ముఖంలోకి చూసింది. వాడిమీది ప్రేమతో, జాలితో కళ్ళలో నీళ్ళు తిరుగు తున్నాయి.

జాగరూకులై ఉండేవారికి మాత్రమే లభించిన అవకాశం సాధారణంగా మేలు చేకూర్చు తుంది.

—జోబర్ట్

ఆ డెల్లి పోతాడు. ఎప్పుడో వత్తాడు. చూత్తాడు. పోతాడు. ఈ సేమలు, ఆసేచ్చలు ఉంటయ్యా?

బెమ! అంతా బెమ!

అవలాడు ఎవడని?

"ఏందే, జావకాలే ?"

లోపల్నుంచి కోటయ్య కేక పెశాడు.

కట్టుకున్నవాడి సంగతి గుర్తుకు రాగానే భాగ్గెమ్మ మనస్సు ఆప్యాయతతో నిండిపోయింది. ఆడు నాలుగురోజుల మట్టి బండి వెయ్యలేదు. రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు. రెన్నాల మట్టి సత్తే. ఇయ్యాలకూడా నీరసంతో ఎల్లలేక పోయాడు. ఇక తప్పక రాజమ్మ నడిగి అప్పు తీసుకుని నూకలు కొనుక్కుని సాయి రాజేసింది. తీరా చూత్తే చితుకులు లేవు. కొడుకుని ప్రతిపాలి చితుకులు తెమ్మని పంపింది.

"ఒరే, నిజంగా మాసినావా? రాజమ్మ నేనా?" అంది ఏడుస్తూ.

"సత్తెపెమానం."

"మ న్నేడున్నా అప్పుడు?"

"కాలవొచ్చింది గందా? చింత కొడ తన్నా."

భాగ్గెమ్మ ఆలోచించలేకపోయింది.

"లే, అయ్యని లేపు" అంది కళ్ళు తుడుచుకుంటూ.

వీరడు ఉత్సాహంతో లేచాడు.

• • •

ఆ కాస్త జావ ఆప్యాయంగా తాగారు తండ్రీ, కొడుకూ.

"నువ్వు తొంగో, ఏడకెల్లమాక. మామ వత్తా డిప్పుడు" అన్నాడు కోటయ్య, కుక్కిమంచం మీద కూల బడుతూ.

వీరడి కీ మాట వినపడిందో లేదో, బిళ్ళంగోడు ఆడటానికి సరుగు పెట్టాడు.

భాగ్గెమ్మ మనస్సులో గింగురు మంటున్నది.

ఆ సందె సీకట్లో ఇవే మాటలు.

"ఎవరితో చెప్పమాక —"

అంటే సరిపోయిందేటి?

కాలవ యినలేదా?

మామిడికొమ్మ యినలేదా?

రగతం కరుతున్న మనసు యినలేదా?

ఒరు మరిచిపోతారు?

మీసం సరిగా రాని పిన్నయ్యగారు అసహ్యంగా వెకిలిగా సూత్త ఉంటే సిగ్గుతో సచ్చిపోయేది.

"ఆడి ముకం సూడు, ఎట్టా సూత్తాడో?" అంది కొంతం అసహ్యంతో.

"పోనీలే, మనకేటి, మన మటు సూడద్దు."

పిన్నయ్యగారు ఎంతమందికి ఇట్టా అన్నాయం సేశారో?

"ఆళ్ళు మారాజులు. గొప్పోళ్ళు. ఆళ్ళని మనమేటన్నా సెపంచం నమ్మదు. ఆళ్ళ మొగాన బగమంతుడు అట్టా రాశాడు. మన మొగాన ఇట్టా రాశాడు. ఊకో" అంది కన్నీటితో.

కొంతం ఊరుకోలేక పోయింది. ఏరేసుకుంది.

ఈ కన్నీటికి అంతెక్కడ?

మళ్ళీ ఇయ్యాల సమాధిని తవ్వాడు వీరడు.

ఆడికేటి తెలుసు?

పిచ్చి మారాజు.

మాపటేల, ఇంకా సీకటి పడకముందే ఆకలాకి అంటాడు. తన పక్కన అడ్డి మూత్తే కోపంతో పేరెయ్యాలనిపిత్తుంది. అంతలో పేమతో అక్కున చేర్చుకోవా లనిపిత్తుంది. ఏటో ఇది.

అంతా బెమ!

ఆడు ఈ పెపంచమే మరిచిపోయి సినీమా పాటలు పాడుతున్నాడు. ఎంత సంబరమో!

భాగ్గెమ్మ కడుపులో ఎవరో చెయ్యి పెట్టి దేవుతున్న ట్లనిపించింది.

• • •

"ఒరే! నా బతుకు నీకు తెలవదా? ఆడు నా సేనం. బద్రం" అంది ఏడుస్తూ.

"అంతా నా కొగ్గెయ్" అన్నాడు సత్తెం.

"ఉత్తరమ్మక్క, ఏత్తా ఉండు. అయ్యని మరిసిపోమాక."

"ఏ టక్కయ్యా? ఏటి ఇదేమన్నా..." మాటలు వినిపించలేదు.

"ఇండ, ఈ రూపాయుంచుకో."

వీరడి ముఖం చేటంత అయింది.

"వత్తాం" అంటూ బయలుదేరారు.

"తొరగా నడు. మళ్ళీ బస్సుపోతుంది" అంటూ ఉషారు చేశాడు సత్తెం.

కనుమరుగైందాకా ఊరుకుని లోపలి కొచ్చి బావురుమంది.

"ఆడికి నా నేమీ కాను. నన్నొగ్గేసి పోయిండు."

"ఎందుకట్టా బాదపడతావక్కారే. ఏ చనాన పడితే ఆ చనాన మాసిరావచ్చు. అవును రేత్తిరి సంగతేటి?"

అకస్మాత్తుగా గుర్తు వచ్చింది.

రాజమ్మ ఇచ్చిన డబ్బు, పెద్దయ్య గారు విసిరేసిన పది రూపాయలే నేమో?

గబగబా పెట్టె తెరిచి మిగిలిన రూపాయి నోటు తీసుకుని బయలు దేరింది.

కాలవలో నీళ్ళు గలగలా పారుతు న్నాయి. రక్తం కక్కుతున్న సూర్యుడు నీళ్ళన్నిటినీ రక్తమయం చేశాడు.

దూరంగా పెద్దయ్యగారి భవంతి, గతాన్ని గుర్తుచేస్తూ నవ్వుతున్నది వికృతంగా.

'ఈ బతుకులో ఏముంది? సినిగే పోయింది' అనుకుంది.

భాగ్గెమ్మ గుండెని ఎవరో తీసుకెళ్ళి రైలు చక్రం క్రింద పెట్టినట్లయింది.

శరీరమంతా కోస్తున్నట్లుంది.

దూరంగా వీరడు, సత్తెం కాలవ గట్టు మీద పడిపోతున్నారు.

అగ్నిపర్వతం పగిలింది. భయంకర మైన వేదన మనస్సుని పిండేస్తున్నది.

దూరంగా మామిడితోపులో నీడలు వికృతంగా నవ్వు తున్నాయి. ఆ నవ్వుల మధ్య పీడకలలా పెద్దయ్యగారి భవనం చీకట్లో దాక్కుంటున్నది.

కసితో, కోపంతో, అవమానంతో, దుఃఖంతో ఏమీ చేయలేని నిస్సహాయ తతో రూపాయినోటుని ముక్కలు ముక్కలుగా చింపి విసిరి కొట్టింది.

క్రమంగా అసుర సంధ్య వ్యాపి స్తున్నది. ఎర్రబడింది ఆకాశం.

ఏదో అనుభవం ఒళ్ళంతా కదిలింది. శరీరం మండిపోతున్నది.

పాప భారాన్ని భరించలేక నీళ్ళు రూపాయినోటు ముక్కల్ని ఒడ్డుకు పెట్టేశాయి.

భాగ్గెమ్మ కన్నీళ్ళలో ముక్కలయిన ఈ రూపాయి నోటుతోపాటు వీరడు కరిగిపోతున్నాడు. ★